# Introduction to 2 Thessalonians
# 2 థెస్సలొనికయులకు పరిచయము

రెవ పీటర్ ఈవెన్సన్ Peter Evensen | August 2017

## రచయిత - Author

ఈ పత్రిక ప్రారంభంలోనే పౌలు తనను రచయితగా పరిచయం చేసుకొంటున్నాడు.

**2 థెస్సలొనికయులకు 1:1** మన తండ్రియైన దేవునియందును ప్రభువైన యేసు క్రీస్తునందును ఉన్న థెస్సలొనీకయుల సంఘమునకు పౌలును, సిల్వానును, తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది.

లేఖ ముగింపులో, పౌలు వ్రాస్తూ:

**2 థెస్సలొనికయులకు 3:17** I, పౌలను నేను నా చేవ్రాతతో వందనమని వ్రాయు చున్నాను; ప్రతి పత్రికయందును అదే గురుతు, నేను వ్రాయుట ఈలాగే.

థెస్సలోనీకయులకు వ్రాసిన మొదటి లేఖ మాదిరిగానే, ఈ పత్రిక రచయితలుగా తన సహచరులైన సిల్వాను (సీల) మరియు తిమోతిని కూడా పౌలు పరిచయం చేస్తున్నాడు. వీరువురు తన రెండవ మిషనరీ ప్రయాణంలో పాల్ యొక్క సహచరులు ఉన్నారు.

## గ్రహీతలు మరియు నేపథ్యం - Recipients and Background

మొదటి వచనంలో పౌలు తాను ఎవరికీ ఈ పత్రికను వ్రాస్తున్నాడో తెలియజేస్తున్నాడు. "థెస్సలోనీకయుల సంఘమునకు". ఈ సంఘం యొక్క చరిత్ర మరియు నేపథ్యం కోసం "1 థెస్సలొనికయులకు" నోట్స్ చూడండి.

## సందర్భం మరియు ఉద్దేశ్యము - Occasion and Purpose.

మొదటి లేఖను పౌలు థెస్సలొనీకకు పంపిన తర్వాత వారి గురించి పౌలు తిమోతి ద్వారా కొన్ని విషయాలు తెలుసుకున్నట్లుగా కనబడుచున్నది. ప్రభువు యొక్క రాకడ గురించి మరియు శ్రమలను ఎదుర్కొనే విషయం గురించి వారిలో ఇంకా కొన్ని ప్రశ్నలు ఉన్నాయని పౌలు గ్రహించాడు.

ఈ క్రింది వాటి కొరకు పౌలు ఈ రెండవ లేఖ రాశారు:

- శ్రమలు ఎదుర్కొనే విషయంలో సంఘాన్ని ప్రోత్సహించుటకు
- ఇంతకు ముందు తన మొదటి పత్రిక వ్రాసినప్పుడు ప్రభువు యొక్క రాకడ గురించి వచ్చిన అపార్థం మరియు తప్పుడు విమర్శలకు సరైన సమాధానం ఇచ్చుట కొరకు
- పని చేయకుండా ఖాళీగా గడుపుట అనే నిరంతర సమస్యను గురించి వ్రాశాడు.

## వ్రాసిన కాలం - Date of Writing

సిల్వాను (సీల) మరియు తిమోతి ఇంకా తనతో ఉండుటను బట్టి చూస్తే, మొదటి లేఖ వ్రాసిన తరువాత కొద్ది కాలానికే తాను ఇంకా కోరింతు ఉండగానే పౌలు ఈ రెండవ లేఖను కూడా వ్రాసినట్లు తెలియగలదు. తన రెండవ సువార్త దండయాత్ర ప్రయాణంలో పౌలు కోరింత్ ను వదిలిన తర్వాత సిలా మరియు తిమోతి ఇద్దరు ఆయనతో లేరు.

ఈ లేఖలోని సారాంశం కూడా మొదటి లేఖ సారాంశంలోని చాలా విషయాలతో పోలి ఉంటాయి.

ఈ విషయాలన్నింటి బట్టి పౌలు కోరింతులో నివసించిన 18 నెలల కాలంలో మొదటి లేఖ వ్రాసిన కొద్ది దినాలకే బహుశా పౌలు ఈ ఉత్తరాన్ని వ్రాసి యుంటాడు. క్రీ.శ 53లో కోరింతు మజిలీలోని చివరి దినాలలో అయిఉండవచ్చు. కోరింతు నుండి ఆయన వ్రాసిన మొత్తం మూడు లేఖలలో ఇది మూడవదిగా భావించవచ్చు.

## విషయ సూచిక Content

లేఖను మూడు ప్రధాన విభాగాలుగా విభజించవచ్చు:

***1. శుభములు మరియు ప్రోత్సాహం - Greeting and Encouragement (1:1-12)***

ఈ లేఖలోని శుభవచనం మొదటి లేఖలో శుభవచనాన్ని చాలా వరకు పోలి ఉంటుంది . (1 **థెస్సలొనికయులకు** 1:1తో పోల్చండి), మొదటి లేఖ మాదిరిగానే దేవునినుండియు ప్రభువైన యేసుక్రీస్తునుండియు కృపయు సమాధానమును తెలియజేస్తూ ప్రభువులో బహుగా అభివృద్ధిపొందిన వారి విశ్వాసమును బట్టి వారందరిలో ప్రతి వాడును ఎదుటివానియెడల చూపు ప్రేమ విస్తరించుటను బట్టి దేవునికి ధన్యవాదాలు చెప్పడం ద్వారా ఈ లేఖను పౌలు ప్రారంభిస్తున్నాడు.

> **2 థెస్సలొనికయులకు 1:3-4** సహోదరులారా, మేమెల్లప్పుడు మిమ్మునుగూర్చి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు బద్ధులమై యున్నాము. ఇది యుక్తమే; ఏలయనగా మీ విశ్వాసము బహుగా అభివృద్ధిపొందుచున్నది. మీ అందరిలో ప్రతి వాడును ఎదుటివానియెడల చూపు ప్రేమ విస్తరించు చున్నది. **4** అందువలన మీ హింసలన్నిటిలోను, మీరు సహించుచున్న శ్రమలలోను, మీ ఓర్పును విశ్వాసమును చూచి, మేము దేవుని సంఘములలో మీయందు అతిశయ పడుచున్నాము ( 1 **థెస్సలొనికయులకు** 1:2-3చూడండి ).

వారిని శ్రమ పరచు వారికి శ్రమ కలిగుతుందని అట్టి వారికి దేవుని యొక్క దండన ఉన్నదని హామీ ఇస్తూ పౌలు థెస్సలోనీకయులకు ఉపశమనం కలిగించే మాటలు వ్రాస్తున్నాడు.

> **2 థెస్సలొనికయులకు 1:6-9** ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతోకూడ పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై, 7 దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు 8 మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతోకూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే. 9 ఆ దినమున తన పరిశుద్ధులయందు మహిమపరచబడుటకును, విశ్వసించినవారందరి యందు ప్రశంసింపబడుటకును,ప్రభువు వచ్చినప్పుడు అట్టివారు ఆయన సముఖము నుండియు ఆయన ప్రభావమందలి మహిమనుండియు పారదోలబడి, నిత్యనాశనమను దండన పొందుదురు

పాల్ మరియు అతని సహచరులు ఎల్లప్పుడూ థెస్సలోనీకయుల కొరకు ప్రార్థిస్తున్నామని చెప్పడం ద్వారా పౌలు ఈ విభాగాన్ని ముగిస్తున్నాడు.

> **2 థెస్సలొనికయులకు 1:11-12** అందువలన మన దేవునియొక్కయు ప్రభువైన యేసు క్రీస్తుయొక్కయు కృపచొప్పున మీయందు మన ప్రభువైన యేసు నామమును, ఆయనయందు మీరును మహిమనొందునట్లు, 12 మేలు చేయవలెనని మీలో కలుగు ప్రతి యాలోచనను, విశ్వాసయుక్తమైన ప్రతి కార్యమును బలముతో సంపూర్ణము చేయుచు, మనదేవుడు తన పిలుపునకు మిమ్మును యోగ్యులుగా ఎంచునట్లు మీకొరకు ఎల్లప్పుడును ప్రార్థించుచున్నాము.

***2. ప్రభువు యొక్క రెండవ రాకడ The Lord's Second Coming (2:1-17)***

రెండవ విభాగంలో పాల్ క్రీస్తు యొక్క రెండవ రాకడను గురించి మాట్లాడుతున్నాడు. ఇదే విషయం పాల్ తన మొదటి లేఖలో కూడా ప్రస్తావించాడు. (1 **థెస్సలొనికయులకు** 4:13-5:11). కొంతమంది క్రీస్తు ఇదివరకే తిరిగి వచ్చాడని ఈ విషయంలో థెస్సలొనికయులు

వెనుకబడి ఉన్నారనే తప్పుడు బోధలనుబట్టి థెస్సలొనికయులు బాధ పడుటను బట్టి పౌలు ఈ భాగం వ్రాస్తున్నాడు.

**2 థెస్సలొనికయులకు 2:1-2** సహోదరులారా, ప్రభువుదినమిప్పుడే వచ్చి యున్నట్టుగా ఆత్మ వలననైనను, మాటవలననైనను, మా యొద్దనుండి వచ్చినదని చెప్పిన పత్రికవలననైనను, ఎవడైనను చెప్పినయెడల 2 మీరు త్వరపడి చంచలమనస్కులు కాకుండవలెననియు, బెదరకుండవలెననియు, మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడనుబట్టియు, మనము ఆయనయొద్ద కూడుకొనుటను బట్టియు, మిమ్మును వేడుకొనుచున్నాము

రెండవ రాకడ గురించిన ఈ తప్పుడు బోధన వ్యాప్తి పాల్ వరకు రాగా అందునుబట్టి అతడు ఈ లేఖను అత్యవసరంగా వ్రాస్తున్నాడు. కొన్ని స్పష్టమైన విషయాలు జరిగే వరకు ప్రభువురాడని పాల్ థెస్సలోనీకయులకు చెబుతున్నాడు.

**2 థెస్సలొనికయులకు 2:3** మొదట భ్రష్టత్వము సంభవించి నాశన పాత్రుడగుపాపపురుషుడు బయలుపడితేనేగాని ఆ దినము రాదు

దేవుని నుండి దూరంగా పోవడం, (దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు), మరియు "అక్రమము మరియు అంత్యక్రీస్తు బయల్పడే వరకు ప్రభువు రాడని తెలియ జేస్తున్నాడు. యోహాను తన పత్రికలలో చెప్పిన అంత్య క్రీస్తును గూర్చిన ముఖ్యమైన సమాచారాన్ని పౌలు ఇక్కడ తెలియజేస్తున్నాడు.

**1. ఏది దేవుడనబడునో, ఏది పూజింపబడునో, దానినంతటిని ఎదిరించుచు, దానికంతటికిపైగా వాడు తన్నుతానే హెచ్చించుకొనుచు, తాను దేవుడనని తన్ను కనుపరచు కొనుచు, దేవుని ఆలయములో కూర్చుండును గనుక ఏవిధముగానైనను ఎవడును మిమ్మును మోసపరచ నియ్యకుడి. (2:4)**

దేవుని ఆలయంలో కూర్చొనే ఈ అంత్య క్రీస్తు ఒక తప్పుడు మత నాయకుడు. అతడు క్రీస్తు యొక్క పని చేస్తూ ఉన్నాని చెప్పి వాస్తవానికి క్రీస్తు యొక్క బలమైన ప్రత్యర్థిగా కార్యాలు చేస్తూ ఉంటాడు.

**2. నశించుచున్నవారు తాము రక్షింప బడుటకై సత్యవిషయమైన ప్రేమను అవలంబింపక పోయిరి గనుక, వారి రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను, నానావిధములైన సూచకక్రియలతోను, మహత్కార్యములతోను (2:9)**

అనేక అద్భుతాలు మరియు చిహ్నాలు చేయుటకు ఈ అంత్య క్రీస్తుకు సాతాను తన మద్దతు ఇస్తూ సహాయపడుచుంటాడు గనుక దీనిని బట్టి అనేకులను దేవుని యందలి విశ్వాసంనుండి దూరం చేయడంలో అంత్య క్రీస్తు విజయవంతం అవుతాడు.

**3. ధర్మవిరోధ సంబంధమైన మర్మము ఇప్పటికే క్రియచేయుచున్నది గాని, యిదివరకు అడ్డగించుచున్నవాడు మధ్యనుండి తీసి వేయబడు వరకే అడ్డగించును. 8 అప్పుడా ధర్మవిరోధి బయలుపరచబడును. ప్రభువైన యేసు తన నోటియూపిరిచేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశముచేత నాశనము చేయును (2:7-8)**

ఈ అంత్య క్రీస్తు యొక్క పని పౌలు కాలంనుండే ప్రారంభమై యేసు ప్రభువు రాకడ వరకు కొనసాగుతుంది.

ఈ ప్రకటన విషయాలనుబట్టి అంత్యక్రీస్తు అనేవాడు అనేకులు నమ్ముచున్నట్లు ఒక రాజకీయనాయకుడు కాడు అని స్పష్టమగుచున్నది. అంతే కాకుండా ఈ అంత్యక్రీస్తు ఒక నిర్దిష్టమైన వ్యక్తి కాడని తెలియుచున్నది. సార్వత్రిక క్రైస్తవ సంఘంలో ఒక ప్రముఖ స్థానాన్ని వహించె ఒక మత నాయకుడని తెలియుచున్నాది. ఈ పాప పురుషుడు తప్పుడు ప్రవచనాలతో విశ్వాసులను మార్గం మళ్ళిస్తాడనే వాక్యం సార్ధకం చేసుకుంటాడు.

ఒక చక్కని ప్రోత్సాహంతో పాల్ ఈ విభాగాన్ని ముగించుచున్నాడు. అనేకులు సత్యాన్ని తిరస్కరిస్తుండగా దేవుడు థెస్సలోనీకయులను సత్యమునకు మరియు విశ్వాసమునకు పిలిచాడు. (2:10-12).

**2 థెస్సలొనీకయులకు 2:13-14** ప్రభువువలన ప్రేమింపబడిన సహోదరులారా, ఆత్మ మిమ్మును పరిశుద్ధపరచుటవలనను, మీరు సత్యమును నమ్ముటవలనను, రక్షణపొందుటకు దేవుడు ఆదినుండి మిమ్మును ఏర్పరచుకొనెను గనుక మేము మిమ్మునుబట్టి యెల్లప్పుడును దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింప బద్ధులమైయున్నాము. 14 మీరీలాగున రక్షింపబడి మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క మహిమను పొందవలెనని, ఆయన మా సువార్త వలన మిమ్మును పిలిచెను.

తరువాత పాల్ థెస్సలొనికయులను ప్రోత్సహిస్తున్నాడు:

**2 థెస్సలొనీకయులకు 2:15** కాబట్టి సహోదరులారా, నిలుకడగా ఉండి మా నోటిమాటవలననైనను మా పత్రిక వలననైనను మీకు బోధింపబడిన విధులను చేపట్టుడి.

చివరిలో పౌలు వారి కొరకు ప్రార్ధన చేస్తున్నాడు. ప్రభువైన యేసుక్రీస్తు వారిని ప్రేమించి, కృపచేత నిత్యమైన ఆదరణయు, శుభ నిరీక్షణయు అనుగ్రహించి వారి హృదయములను ఆదరించి, ప్రతిసత్కార్యమందును ప్రతిసద్వాక్య మందును వారిని స్థిరపరచునని పౌలు వారిని ప్రోత్సహిస్తున్నాడు (2:16-17).

## 3. సాధారణ బోధలు మరియు ముగింపు తీర్మానం *General Exhortations and Conclusion (3:1-18)*

ఈ విభాగంలో పాల్, సిల్వాను మరియు తిమోతి ఎటువంటి అవరోధంలేక దేవుని వాక్యాన్ని వ్యాప్తి చేయుటకును మరియు మూర్ఖులైన దుష్టమనుష్యుల చేతిలోనుండి తప్పింపబడు నిమిత్తమును, వారి కొరకు ప్రార్ధించమని అడుగుచున్నాడు. అంతే కాకుండా ప్రభువునందు నమ్మకముంచి నట్లైన ఆయన వారిని స్థిరపరచి దుష్టత్వమునుండి కాపాడతాడని పౌలు థెస్సలొనికయులను ప్రోత్సహిస్తున్నాడు.

చివరిగా పౌలు వారిలో కొందరు ఏ పనియు చేయక పరుల జోలికి వెళ్ళుటను బట్టి వారికి హెచ్చరిక ఇస్తున్నాడు. తన మొదటి లేఖలో కూడా ఈసమస్య గురించి క్లుప్తంగా ఎత్తి వ్రాశాడు. (1 థెస్సలోనీకయులకు 4:11-12), తన మొదటి లేఖలో కూడా ఇతరుల మీద ఆధారపడకుండా సొంతకార్యములను జరుపు కొనుటయందును వారి చేతులతో పనిచేయుటయందును ఆశకలిగి యుండవలెననియు, వారిని హెచ్చరించాడు. ఈ రెండవ లేఖలో పౌలు తన హెచ్చరికలను మరింత తీవ్రం చేశాడు.

**2 థెస్సలొనీకయులకు 3:6-8** సహోదరులారా, మావలన పొందిన బోధన ప్రకా రముకాక అక్రమముగా నడుచుకొను ప్రతి సహోదరుని యొద్దనుండి తొలగిపోవలెనని మన ప్రభువైన యేసు క్రీస్తు పేరట మీకు ఆజ్ఞాపించుచున్నాము. 7 ఏలాగు మమ్మును పోలి నడుచుకొనవలెనో మీకే తెలియును. మేము మీ మధ్యను అక్రమముగా నడుచుకొనలేదు; 8 ఎవనియొద్దను ఉచితముగా ఆహారము పుచ్చుకొనలేదు; మేము మీలో ఎవనికిని భారముగా ఉండకూడదని ప్రయాసముతోను కష్టముతోను రాత్రింబగళ్లు పనిచేయుచు జీవనము చేసితిమి.

**2 థెస్సలొనీకయులకు 3:10** 10 మరియు మేము మీ యొద్ద ఉన్నప్పుడు--ఎవడైనను పనిచేయ నొల్లని యెడల వాడు భోజనము చేయకూడదని మీకు ఆజ్ఞా పించితిమి గదా.

**2 థెస్సలొనీకయులకు 3:14-15** ఈ పత్రిక మూలముగా మేము చెప్పిన మాటకు ఎవడైనను లోబడని యెడల అతనిని కనిపెట్టి, అతడు సిగ్గుపడు నిమిత్తము అతనితో సాంగత్యము చేయకుడి. 15 అయినను అతనిని శత్రువుగా భావింపక సహోదరునిగా భావించి బుద్ధి చెప్పుడి.

సిల్వాను మరియు తిమోతి పాటు పౌలు తమ్మును ఒక ఉదాహరణగా ఇక్కడ చెప్పుచున్నాడు. తమ భోజనం కొరకు తాము పని చేయుచు బ్రతికామని చెప్పుచున్నాడు. అంటే దేవుని వాక్యం ప్రకటించేవారందరూ పని చేయాలని కాదు మరియు సంఘం వారిని పోషించకూడదని పౌలు ఇక్కడ చెప్పడంలేదు.

**2 థెస్సలొనికయులకు 3:9** మీరు మమ్మును పోలి నడుచుకొనవలెనని మమ్మును మేము మాదిరిగా కనుపరచుకొనుటకే యీలాగు చేసితిమి గాని, మాకు అధికారములేదని చేయలేదు.

పాల్ మరియు అతని సహచరులు థెస్సలొనికయుల చేత పోషింపబడుటకు హక్కు కలిగిన వారు. కాని వారు థెస్సలొనికయులకు మాదిరికరముగా ఉండుటకై తమ హక్కును వినియోగించుకోకూడదని వారు నిర్ణయించుకున్నారు. సువార్త ప్రకటించువాడు సువార్త ద్వారా పోషింపబడాలని పౌలు తన పత్రికలలో అనేక చోట్ల చెప్పాడు. (మత్తయి 10:10 పనివాడు తన ఆహార మునకు పాత్రుడు కాడా? 1 కొరింథీయులకు 9:4-14, 1 తిమోతి 5:17-18). కేవలం ఆర్ధిక లాభం కోరుతూ ప్రయాణించే ఇతర బోధకుల వంటి వారిగా ఉండకుండా మిషన్ ప్రయాణాలలో పౌలు స్వచందంగా తన హక్కును వదలుకున్నాడు.

పాల్ ఒక చక్కని ప్రార్థనతో ఈ పత్రికను ముగిస్తున్నాడు.

**2 థెస్సలొనికయులకు 3:16** సమాధానకర్తయగు ప్రభువు తానే యెల్లప్పుడును ప్రతి విధముచేతను మీకు సమాధానము అనుగ్రహించును గాక. ప్రభువు మీకందరికి తోడైయుండును గాక.

ఈ లేఖ యొక్క ప్రామాణికతకు చిహ్నంగా పౌలు తన సొంత చేతితో వ్రాస్తూ ముగింపు అభినందన తెలియజేయడం చాల గొప్ప విషయం.

**2 థెస్సలొనికయులకు 3:17** పౌలను నేను నా చేవ్రాతతో వందనమని వ్రాయు చున్నాను; ప్రతి పత్రికయందును అదే గురుతు, నేను వ్రాయుట ఈలాగే.

ఒక తప్పుడు లేఖ తెచ్చి ఇది పౌలు వ్రాశాడు అని పెర్కొనదానికీ వీలు లేకుండా పత్రిక యొక్క "స్వచ్ఛత" కొరకు గుర్తుగా ఈ విధంగా చివరలో స్వహస్తాలతో వ్రాయడం పౌలు యొక్క అలవాటు. (చూడండి 2: 2), (గలతీయులకు 6:11 చూడండి).

## <u>గ్రంధ విభజన Outline</u>

1. శుభములు Greeting (1:1-2)
2. ప్రోత్సాహం Encouragement (1:3-12)
3. ప్రభువు యొక్క రెండవ రాకడ The Lord's Second Coming (2:1-17)
4. సాధారణ బోధనలు General Exhortations (3:1-15)
   a. ప్రార్థనకు ప్రబోధం Exhortation to Prayer (3:1-5)
   b. ఉద్యోగ సేవలకు ప్రబోధం Exhortation to Work (3:6-15)
5. ముగింపు తీర్మానం Conclusion (3:16-18)

